Tel: +91 022 4918 6200; **E-mail:** paytm.ipo@linkintime.co.in; **Investor Grievance E- mail:** paytm.ipo@linkintime.co.in
Website: www.linkintime.co.in; **Contact Person:** Shanti Gopalkrishnan; **SEBI Registration No.:** INR000004058

For **ONE 97 COMMUNICATIONS LIMITED**
On behalf of the Board of Directors
Sd/-
Company Secretary & Compliance Officer

Place : New Delhi
Date : November 17, 2021

THE LEVEL OF SUBSCRIPTION SHOULD NOT BE TAKEN TO BE INDICATIVE OF EITHER THE MARKET PRICE OF THE EQUITY SHARES ON LISTING OR THE BUSINESS PROSPECTS OF ONE 97 COMMUNICATIONS LIMITED.

ONE 97 COMMUNICATIONS LIMITED has filed the Prospectus with the RoC and thereafter with SEBI and the Stock Exchanges. The Prospectus shall be available on the website of the SEBI at www.sebi.gov.in as well as on the websites of the book running lead managers, Morgan Stanley India Company Private Limited, Goldman Sachs (India) Securities Private Limited, Axis Capital Limited, ICICI Securities Limited, J.P. Morgan India Private Limited, Citigroup Global Markets India Private Limited and HDFC Bank Limited at www.morganstanley.com, www.goldmansachs.com, www.axiscapital.co.in, www.icicisecurities.com, www.jpmipl.com, www.online.citibank.co.in/rhtm/citigroupglobalscreen1.htm and www.hdfcbank.com, respectively. Any potential investor should note that investment in equity shares involves a high degree of risk and for details relating to such risks, see "*Risk Factors*" on page 38 of the Prospectus. Potential investors should not rely on the DRHP for any investment decision.

The Equity Shares have not been and will not be registered under the U.S. Securities Act or any state securities laws in the United States, and, unless so registered, may not be offered or sold within the United States or to, or for the account or benefit of, U.S. Persons as defined in Regulation S under the U.S. Securities Act ("U.S. Persons"), except pursuant to an exemption from, or in a transaction not subject to, the registration requirements of the U.S. Securities Act and applicable state securities laws in the United States. Our Company has not registered and does not intend to register under the U.S. Investment Company Act in reliance on Section 3(c)(7) of the U.S. Investment Company Act, and investors will not be entitled to the benefits of the U.S. Investment Company Act. Accordingly, the Equity Shares are only being offered and sold (i) to persons in the United States or to or for the account or benefit of, U.S. Persons, in each case that are both "qualified institutional buyers" (as defined in Rule 144A under the U.S. Securities Act) and "qualified purchasers" (as defined under the U.S. Investment Company Act and referred to in the RHP as "QPs") in transactions exempt from or not subject to the registration requirements of the U.S. Securities Act and in reliance on Section 3(c)(7) of the U.S. Investment Company Act; or (ii) outside the United States to investors that are not U.S. Persons nor persons acquiring for the account or benefit of U.S. Persons in offshore transactions in reliance on Regulation S under the U.S. Securities Act and the applicable laws of the jurisdiction where those offers and sales occur. There will be no public offering in the United States.

CONCEPT

మనం ఏ స్థాయిలో ఉన్నా డ్రెస్సు, అడ్రస్సు మారకూడదు



జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు, పక్కన మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్, చిరంజీవి

ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: మనం ఏస్థాయిలో ఉన్నా మనడ్రెస్సు, అడ్రెస్సు మారకూడదని మన సంస్కృతి, భాష, కట్టుబాట్లను పాటించాలని ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం అమీర్ పేట్‌లోని లాల్ బంగ్లాలో ఓ ప్రైవేట్ దయాగ్నోస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవానికి తెలంగాణ మంత్రులు హరీష్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సినీనటుడు చిరంజీవితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరా బాద్ హెల్త్ హబ్‌సిటీగా మారుతుందని కొనియాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో కరోనా ఒక టీచర్ అని, అది మనకు ఎన్నో పాఠాలను నేర్పుతుందన్నారు. జీవితంలో ఎప్పుడూ నెగిటివిటి ఉండొద్దని కరోనా విషయంలో నెగెటివ్ ఉండాల్సి ందేనన్నారు. పట్టణాల్లో కరోనా భాగా విజృంభించిందని, గ్రామాల్లో కరోనా ప్రభావం లేదన్నారు. పట్టణాల్లో జీవనం, జీవన విధానం దగ్గరదగ్గరా ఉందని, రాబోయే రోజుల్లో గాలి వెలుతురు వచ్చేలా ఇంటి నిర్మాణాలు చేపట్టాలని సూచించారు. "గాలి వెలుతురు రాకపోతే అది ఇల్లే కాదు. ఇంటికి సౌందర్యమా ,సౌకర్యమా ఏది ముఖ్యమో ఆలోచించుకోవాలి. సౌకర్యం ఉంటేనే ఇళ్లు సౌందర్యంగా ఉంటుంది. ఫిజికల్ పిట్నెస్‌కావాలి, శారీరక శ్రమ చేయాలి. పిజ్జా బర్గర్ విదేశాల్లో అవసరం . విదేశాల్లో పనికొస్తాయి. మనకు ఆతిండి పనికిరాదు. మన సంస్కృతి ,మనభాషా, మనకట్టుబాట్లు అన్ని పాటించాలి. మనం ఏస్థాయిలో ఉన్నా మనడ్రెస్సు,అడ్రెస్సు మారకూడదు " అని వ్యాఖ్యానించారు.

వెంకయ్యనాయుడు రాష్ట్రపతి కావడం నాకోరిక: చిరంజీవి

ఎన్టీఆర్ తర్వాత తెలుగువారికి అంతటి గుర్తింపు తెచ్చింది వెంకయ్య నాయుడేనని చిరంజీవి అన్నారు. వెంకయ్య నాయుడు రాష్ట్రపతి కావడం తనకోరిన అని వెల్లడిం చారు. ఈ మధ్యకాలంలో ఆరోగ్యాన్ని అందరూ నెగ్లెట్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పునీత్‌రాజ్‌కుమార్ ఫ్యామిలీలో కార్డియాక్ జీన్ ఉందని, అలాంటిది ముందే తెలుసుకుని ఉంటే ఇంత ఇబ్బంది ఆకుటుంబానికి ఉండేది కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు రాఘవేందర్‌రావు, మాజీ క్రికెట్ అజారుద్దీన్, పుల్లెల గోపీచంద్, ద్రోణపల్లి హారిక, ఏమీ మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్, దయాగ్నోస్టిక్ వ్యవస్థాపకులు కంచర్ల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం చేయాలి

జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు వ్యతిరేక వ్యవసాయ చట్టాలను వ్యతిరేకిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని జాతీయ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు కోదండరెడ్డి డిమాండ్ చేశారు. వర్షకాలం వరి వేయకముందే వరి ధాన్యంపై కేంద్రం లేఖ రాసిందని ఆయన గుర్తు చేశారు. లేఖ ఇప్పుడే వచ్చినట్టు సీఎం కేసీఆర్ చెబుతున్నారని మండిపడ్డారు. వ్యవసాయ చట్టాలు వచ్చి కూడా సంవత్సరం దాటిందని.. కానీ ఇన్ని రోజులు టీఆర్ఎస్ ఏమీ చేసిందని కోదండరెడ్డి ప్రశ్నించారు.

కేసీఆర్ అన్నం పెట్టే వాళ్లకు సున్నం పెట్టే రకమన్నారు. ఇందిరాపార్క్ ధర్నా కంటే ముందు అసెంబ్లీ సమావేశాలు ఏర్పాటు చేసి వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని డిమాండ్ చేశారు.

అధికారంలో ఉన్న పార్టీలు ధర్నా లు చేయడం ఏమిటి?: మహేష్‌కుమార్ గౌడ్

అధికారంలో ఉన్న పార్టీలు ధర్నా చేయడం ఏంటని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్ గౌడ్ ప్రశ్నించారు. బీజేపీ, టీఆర్ఎస్ మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని విమర్శించారు. ప్రజల దృష్టి మళ్లించేందుకే బీజేపీ, టీఆర్ఎస్‌లు దొంగ నాటకాలు ఆడుతున్నా యన్నారు.

చివరి గింజ వరకు కొంటామన్న కేసీఆర్.. ఆ మాట మీద నిలబడతారో లేదో చెప్పాలని మహేష్ డిమాండ్ చేశారు. దూరదృష్టి లేని సీఎం కేసీఆర్ వల్లనే ఇన్ని సమస్యలు వచ్చాయన్నారు.

TENDER NOTICE

MH Secunderabad invites tender for purchase of Hypo waste Generated from X-Ray Dept. Tenders may please be dropped in quotation box in Main Office. Military Hospital, Trimulgherry, Secunderabad-15 on or before 25 Nov 2021. (Contact No-9956956684).

Sd/- (T.Madhusudan) Co,
Presiding Officer, BOO Dispo of Hypo Waste
For Commandant

కేంద్ర విధానాలతో రాష్ట్రంపై ఆర్థికభారం

అండగా ఉండాల్సిన కేంద్రం అన్యాయం చేస్తోంది

పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వ విధానాలు రాష్ట్రాలకు తీరని అన్యాయం చేస్తున్నాయని పౌరసరఫరాల సంస్థ చైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన రైతు సంక్షేమ చర్యలతో గడిచిన ఏడేళ్లల్లో తెలంగాణలో ధాన్యం దిగుబడులు .. కొనుగోళ్ల కనీవినీ ఎరుగని రీతిలో పెరిగాయన్నారు. ఈ పరిస్థితిలో తెలంగాణకు అండగా నిలవాల్సిన కేంద్రం రైతు వ్యతిరేక విధానాలను అవలభించడం వల్ల దాని ప్రభావం తెలంగాణ రాష్ట్రంపై అధికంగా పడుతోందని చైర్మన్ మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. రవాణా ఛార్జీలు, గోదాములు నిల్వ ఛార్జీలు, గోనె సంచులు.. ఇలా ధాన్య సేరణకు కేంద్ర ప్రభుత్వమే ప్రతి పైసా చెల్లిస్తుందని బీజేపీ నాయకులు మాట్లాడుతున్నారని.. ఇది పచ్చి అబద్ధమని వ్యాఖ్యానించారు. బీజేపీ నాయకులు ధర్నాలు, పర్యటనలు, ప్రకటనలు చేయడం మాని రాష్ట్రానికి అవసరమైన గన్నీ సంచులు, బియ్యం, ధాన్యం నిల్వలకు అవసరమైన స్టోరేజ్ స్పేస్ కల్పించడం, ధాన్యం కొనుగోళ్లకు అనుగుణంగా సీఎంఆర్ గడువు పొడిగించడం, హమాలీ ఛార్జీలు పెంచడం, రాష్ట్రంపై వడ్డీభారం పడకుండా తదితర అంశాలపై దృష్టి సారించి కేంద్రంతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు రాష్ట్రానికి భారంగా మారుతున్నాయన్నారు. దేశంలో తెలంగాణ మినహా ఏ రాష్ట్రం కూడా ఆయా రాష్ట్రాల్లో పండిన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేయడం లేదన్నారు. అవసరమైన గన్నీ సంచులు, డిమాండ్ మేరకు బియ్యం ధాన్యం నిల్వలకు స్టోరేజ్ స్పేస్ కల్పించడం, వ్యాగన్ మూమెంట్ జాప్యం, ధాన్యం కొనుగోళ్లకు అనుగుణంగా సీఎంఆర్ గడువును కుదించడం హమాలీ ఛార్జీల భారం, రాష్ట్రాలపై అదనంగా పడుతోందన్నారు.

6 కేసులు నమోదయ్యాయి.. వెంకట్రామిరెడ్డి నామినేషన్ తిరస్కరించాలి

ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహారిస్తున్నారు

శాసనమండలి రిటర్నింగ్ అధికారికి కాంగ్రెస్ ఫిర్యాదు

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహ రిస్తున్నారని టీపీసీసీ అధ్యక్షులు, ఎంపీ రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న వెంకట్రామిరెడ్డిపై 6 కేసులు నమోదై నప్పటికీ.. తనపై కేసులు లేవని అఫిడ విట్‌లో చూపారని మండిపడ్డారు. శాసనమండలి టీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామిరెడ్డిపై కాంగ్రెస్ నేతలు బుధవారం అసెంబ్లీలోని మండలి రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేశారు. వెంకట్రామిరెడ్డిపై అవినీతి ఆరోపణలు ఉన్నాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఐఏఎస్‌గా ఉన్నప్పుడు అక్రమాలు చేశారని కాంగ్రెస్ నేతలు రిటర్నింగ్ అధికారికి వివరించారు. రిటర్నింగ్ అధికారికి ఫిర్యాదు చేసిన అనంతరం టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికారులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. నిబంధనలు ఉల్లంఘించి సీఎం కేసీఆర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలు ఆన్‌లైన్‌లో ఉంచాలని.. ఇప్పటి వరకు ఎందుకు ఆన్‌లైన్‌లో పెట్టలేదని రేవంత్ ప్రశ్నించారు. టీఆర్ఎస్ అభ్యర్థులపై ఉన్న కేసులను ప్రజలకు తెలియకుండా చేస్తున్నారని విమర్శించారు.

ఎన్నికల ప్రక్రియ అంతా టీఆర్ఎస్ కనుసన్నల్లోనే నడుస్తోందని మండిపడ్డారు. తాము చూపిన అభ్యంతరాలపై ఎన్నికల అధికారులు స్పందించడం లేదన్నారు. అధికారుల తీరుపై రాష్ట్ర, కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎన్నికల అధికారులు సరైన విధంగా స్పందించకపోతే న్యాయస్థానం తలుపు తడతామన్నారు. వెంకట్రామిరెడ్డి విషయంలో సర్వీసు నిబంధనలు పాటించలేదన్నారు. ఆయన రాజీనామాను కేంద్రం ఆమోదించాలన్నారు. ఆయనపై చాలా ఆరోపణలు, ఫిర్యాదులు ఉన్నాయన్నారు. ఆయనపై ఉన్న ఆరోపణలు తేలిన తర్వాతే రాజీనామా ఆమోదించాలన్నారు. వెంకట్రామిరెడ్డి నామినేషన్ పత్రాలను ఆన్‌లైన్‌లో బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. వెంకట్రామిరెడ్డిపై 6 కేసులు ఉన్నాయని.. అందులోని ఒక కేసులో జరిమానా సైతం విధించారని గుర్తు చేశారు. కానీ వెంకట్రామిరెడ్డి సమర్పించిన అఫిడవిట్‌లో ఒక్క కేసు కూడా లేనట్టు పేర్కొన్నారని రేవంత్‌రెడ్డి విమర్శిం చారు. వెంకట్రామిరెడ్డిపై రాష్ట్రపతి, డీవోపీటీ వద్ద ఫిర్యాదులున్నాయన్నారు. హైకోర్టులో కేసులు న్నాయని గుర్తు చేశారు. డీవోపీటీ రాజీనామా ఆమోదించిన తరువాతనే నామినేషన్ వేయాలని.. కానీ అది లేకుండా సీఎస్ రాజీనామాను ఆమోదిం చారని అన్నారు. పశ్చిమ బెంగాల్‌లో సీఎస్ రాజీనామా చేసిన డీవోపీటీ ఆమోదించలేదని రేవంత్‌రెడ్డి గుర్తు చేశారు. తక్షణమే స్పెషల్ అబ్జర్వర్ ద్వారా నివేదిక తెప్పించుకోవాలని సీఈవోను కోరినట్టు చెప్పారు. ఐఏఎస్‌గా ఉండి అధికార పార్టీకి వెంకట్రామిరెడ్డి అనుకూలంగా పనిచేశారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. ఆయనపై అనేక ఆరోపణలు ఉన్నాయ న్నారు. ఇప్పటికీ ఆయనపై సీబీఐతోపాటు అనేక కేసులు కొనసాగుతున్నాయన్నారు. ఆయన రాజీనామాను ఒక్క రోజులోనే ఆమోదించడం జుగుప్సా కరమన్నారు. రాజీనామా చేసిన వెంటనే టీఆర్ఎస్‌లో చేరడం ఎంత వరకు కరెక్ట్ అని ప్రశ్నించారు.

అప్పట్లోనే కేసీఆర్ కాళ్ల మొక్కి పరువు తీశాడన్నారు. మండలి ఎన్నికల్లో వెంకట్రామిరెడ్డి పిటిషన్‌ను తిరస్కరించాలని భట్టి విక్రమార్క డిమాండ్ చేశారు. అధికార వ్యవస్థకే అవమానం తెచ్చేలా వెంకట్రామిరెడ్డి వ్యవహ రించారని భట్టి విమర్శించారు.

నిజామ్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్
(రాష్ట్ర చట్టం క్రింద స్థాపించబడిన విశ్వవిద్యాలయం)
Ph:040-23489000/9244 *040-23396552 ఫ్యాక్స్: 040-23310076
పంజాగుట్ట, హైదరాబాద్-500082, తెలంగాణ. www.nims.edu.in

Rc.No.Plng-I/112/2021 మెయిన్ క్యాంటీన్ **టెండరు ప్రకటన** తేదీ: .09.2021

బిడ్డర్లు ఇ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా NIMSలో మెయిన్ క్యాంటీన్‌ను నడుపుట కొరకు బిడ్స్ దాఖలు కొరకు కోరబడుచున్నది. టెండరు షెడ్యూలు NIMS వెబ్‌సైట్ www.nims.edu.in లో కూడా లభించును. టెండరుకు తదుపరి సవరణ, చేర్పులు, స్పష్టీకరణలు వగైరా ఏవైనా ఉన్నచో పై వెబ్‌సైట్స్ పై మాత్రమే ఉంచబడును. బిడ్డర్లు రెగ్యులర్‌గా వెబ్‌సైట్‌ను చూడవలెనని కోరడమైనది.

DIPR.No.7051-DP/CL/Advt/1/2021-22 తేదీ: 17.11.2021 సం/-. మెడికల్ సూపరింటెండెంట్.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయం, సిద్దిపేట : జిల్లా సిద్దిపేట

ఫైల్ నెం. ఎఫ్1/703/2021, **బహిరంగ ప్రకటన** తేదీ: 15.11.2021

ఇందుమూలముగా పట్టణంలోని వృత్తి, వ్యాపార వాణిజ్య సంస్థల వారికి తెలియజేయునది ఏమనగా పట్టణ పరిశుభ్రత మరియు యం.ఎస్.డబ్ల్యు.యం రూల్స్ 2016, తెలంగాణ పురపాలక చట్టము, 2019 (Act No.11 of 2019) అమలులో భాగంగా పట్టణ పరిశుభ్రత దృష్ట్యా, వృత్తి వ్యాపార వాణిజ్య సముదాయాలను గతంలోనే చెత్త రహిత రోడ్లుగా ప్రకటించుకోవటం, ఉల్లంగించిన వారికి జరిమానాలు విధించటం జరిగినది. ప్రస్తుతం వృత్తి వాణిజ్య వ్యాపార సంస్థల యొక్క సముదాయాలను దృష్టిలో పెట్టుకొని సిద్దిపేట పట్టణ విస్తీర్ణమును 5 మల్లీ జోన్లుగా ఏర్పాటు చేయనైనది. (1) హైదరాబాద్ రోడ్ (8000 మీటర్స్) - జోన్ 1. (2) మెదక్ రోడ్ (7000 మీటర్స్) - జోన్ 2. (3) కరీంనగర్ రోడ్ (3000 మీటర్స్) - జోన్ 3. (4) సుభాష్ రోడ్ (7000 మీటర్స్) - జోన్ 4. (5) శివాజీ విగ్రహం నుండి నర్సాపురం బైపాస్ వయా గవర్నమెంట్ హాస్పిటల్ (7000 మీటర్స్)-జోన్ 5 పైన తెలిపిన (5) జోన్లు 27 కిమీ. (27000 మీటర్లు) ప్రాంతములందు వ్యర్థాలను ప్రతి రోజు వాహనములలో జోన్ల వారీగా తీసుకొని వెళ్ళుటకుగాను సాయంత్రం సమయంలో మీ యొక్క వ్యాపార సంస్థల వద్దకు వచ్చే వాహనములకు మాత్రమే అందించవలసియుండును. పైన తెలుపబడిన (5) జోన్ ల యందు పురపాలక సంఘ సిబ్బంది యొక్క నిరంతర నిఘా ఉండగలదు. ఇట్టి పర్యవేక్షణలో ఎవరైనా రోడ్ల మీద చెత్త వేయడం గమనించినచో అట్టి వారికి పురపాలక సంఘం, సిద్దిపేట ద్వారా చట్ట ప్రకారము జరిమానా విధించబడును. మరియు చట్ట ప్రకారం శిక్షార్హులు కూడా కాగలరు. ఇట్టి అపరాధ రుసుము చెల్లించనిచో పురపాలక సంఘం ద్వారా పొందే ఇతర సౌకర్యాలు నిలిపివేయబడును. అపరాధ రుసుము వసూలు చేయు అధికారులుగా సానిటరీ ఇన్స్‌పెక్టర్లను నియమించనైనది. కావున పైన తెలిపిన (5) జోన్ల ప్రాంతాలలో ప్రజలు మరియు వ్యాపారస్తులు పై విషయమును గమనించి చెత్తవేయకుండా పురపాలక సంఘమునకు సహకరించగలరని తెలియజేయనైనది. ఇట్టి విషయములో ఎవరికి అయిన అభ్యంతరములు ఉన్నచో ఈ రోజు నుండి (7) పనిదినములలో తెలియజేయగలరు. లేని యెడల అందరికి ఆమోదయోగ్యముగా భావిస్తూ జోన్ల వారీగా వాహనములు ఏర్పాటు చేసి వృత్తి వ్యాపార వాణిజ్య సముదాయాల చెత్త (వ్యర్థాల) సేకరణ చేయబడును. ఇట్టి వృత్తి వ్యాపార వాణిజ్య సంస్థల నుండి వ్యర్థాలను ఉత్పత్తి చేసిన వారి నుండి యూజర్ ఛార్జీలు వసూలు చేయబడును. ఇట్టి విషయమును వృత్తి వ్యాపార వాణిజ్య సంస్థల వారు గమనించి పురపాలక సంఘం వారికి సహకరించగలరని ప్రకటించడం అయినది.

DIPR.No.17962-PP/CL/Advt/1/2021-22 తేదీ: 17.11.2021 సం/-. కమిషనర్, పురపాలక సంఘం, సిద్దిపేట.

రాష్ట్రంలో రిజర్వాయర్లు, చెరువుల వద్ద పెరుగుతున్న ప్రమాదాలు

యువకుల ప్రాణాలు తీస్తున్న ఈత సరదా

సర్కారీ విభాగాల అజాగ్రత్తను ఎత్తిచూపిన సిరిసిల్ల దుర్ఘటన

హైదరాబాద్, నవంబరు 17, ప్రభాతవార్త: రాష్ట్రంలో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం, కృష్ణా జలాల తరలింపు పుణ్యమాని రిజర్వాయర్లు, చెరువులకు జలకళ సంతరించుకోగా ఇదే సమయంలో ఇక్కడ వరుసగా జరుగుతున్న ప్రమాదాలు అనేక మంది యువకులు, బాలలను ఒట్టి పుణ్యానికి బలి తీసుకుంటున్నాయి. రిజర్వాయర్లు, చెరువు గట్ల వద్దకు వస్తున్న యువకులు సరదాగా ఈత కొట్టేందుకు దిగుతూ ప్రాణాలు పోగొట్టుకుంటున్న ఘటనలు పెరిగిపోతున్నా సర్కారీ విభాగా లు చోద్యం చూస్తుండడంపై విమర్శలు వస్తున్నాయి. సిరిసిల్లా రాజన్న జిల్లాలో లోయర్ మానేరు డ్యాంలో ఈత కోసం వెళ్లిన ఆరుగురు నీటిలో మునిగి చనిపో వడం సంచలనం రేపింది. వీరంతా 12 నుంచి 17 ఏళ్లలోపు వారే కావడం, ఒకే ప్రాంతానికి చెందిన వారవడంతో ఊరంతా విషాదం నెలకొంది. ఒక్క సిరిసి ల్లాయే కాదు రాష్ట్రంలో నిత్యం ఏదో ఒకచోట చెరువులు, పంట కాలువలు, రిజర్వాయర్ల వద్ద ఈత కోసం వెళుతున్న యువకులు, బాలలలో కొందరు మృత్యు వాత పడుతుండడం పరిపాటిగా మారిందంటే ఇక్కడ వున్న భద్రత ఎంత అపసవ్యంగా వుందో ఊహించుకోవచ్చు. రాబోయే రోజుల్లో కాళేశ్వరంతో పాటు కృష్ణా నది నీటి మళ్లింపుతో పూర్తికానున్న భారీ ప్రాజెక్టుల వద్ద పర్యాటక శాఖ అభివృద్ధి పనులు చేబట్టేందుకు ప్రణాళికలను సిద్ధం చేస్తున ్న తరుణంలో చెరువులు, రిజర్వాయర్లు, పంట కాలువల వద్ద చోటుచేసుకుంటున్న దుర్ఘటనలు సర్కారుకు హెచ్చరిక లాంటిదని నిపుణులు అంటున్నారు.

ఎపిలో గోదావరి, కృష్ణా నదులలో తరచూ ప్రమాదాలు జరుగుతుండడం తెలిసిందే. ఇక్కడి మారుమూల గ్రామాలలో రహదారులు సరిగ్గా లేక పోవడంతో ఇ ప్పటికీ నదీ మార్గాలలో పడవలు, నాటు పడవల్లో ప్రమాదకరంగా ప్రయాణించడం అక్కడి ప్రజలకు పరిపాటిగా మారడం, ఈ క్రమంలో పలుమార్లు ప్రమాదా లు జరుగుతుండడం, ఈ సందర్భంగా పదుల సంఖ్యలో ప్రయాణీకులు మరణిస్తుండడం జరుగుతోంది. ఎపిలో ఈ తరహా ప్రమాదాలు తరచూ జరుగుతున్నా ఇప్పుడు తెలంగాణలో జలకళతో నిండుకుండలను తలపిస్తున్న చెరువులు, రిజర్వాయర్లు, పంట కాలువల వద్ద తరచూ జరుగుతున్న ప్రమాదాలు పదుల సంఖ్య లో యువకులు, బాలల ప్రాణాలను బలిగొంటున్నాయి.

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటయ్యాక నీటి పారుదల విభాగానికి రాష్ట్ర సర్కారు పెద్దపీట వేయడంతో ఇది వరకెన్నడూ లేని విధంగా చెరువులు, రిజర్వాయర్లు వేసవి కాలంలో కూడా జలసిరితో ఉట్టిపడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో చరిత్రలోనే తొలిసారిగా అన్నట్లుగా వేల సంఖ్యలో చెరువులు, పదుల సంఖ్యలో రిజర్వాయర్లలో నీటి కళ సంతరించుకుంది. అయితే ఇదంతా ఆయా ప్రాంతాల రూపురేఖలను సమూ లంగా మారుస్తున్నా ఇదే సమయంలో ఇక్కడ వరుసగా జరుగుతున్న ప్రమాదాల విషయంలో సర్కారీ విభాగాలు వెంటనే దృష్టి సారించాల్సిన అవసరాన్ని సిరి సిల్లాలో జరిగిన ప్రమాదంలో ఆరుగురు బాలల మరణించిన విషాద ఘటన ఎత్తి చూపింది. ఈ ఒక్క ఏడాదిలోనే రాష్ట్ర వ్యాప్తంగా పంట కాలువలు, రిజర్వా యర్లలో ఈత కోసం వెళ్లి, లేదా వాహనాలు పడిపోయి మరణించిన వారి సంఖ్య వంద వరకు వుంటుందని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. కొన్నిసార్లు ప్రమాదాలను ప్రత్యక్షంగా చూసిన స్థానికులు కొందరిని కాపాడిన ఉదంతాలూ వున్నాయి. రాష్ట్రంలోని రిజర్వాయర్లు, చెరువులు, పంట కాలువల వద్ద ఈత కొట్టే ందుకు లేదా సరదాగా నీటిలో దిగేందుకు వస్తున్న యువతీ, యువకులు అక్కడ లోతు ఎంత వుందనే విషయం తెలియక పోవడంతో నీటిలో మునిగి పోతున్నారు.


నీటిలో సరదాగా దిగేందుకు వస్తున్న వారిలో 90 శాతం మందికి ఈత రాకపోవడంతో వీరిలో స్థానికుల సహకారంతో కొందరు ప్రాణాలతో బయట పడు తుండగా మెజారిటీ సంఖ్యలో ప్రాణాలు కోల్పోతున్నారు. గతంలో గ్రామీణ ప్రాంతాలకు చెందిన యువతీ, యువకులు కచ్చితంగా ఈత నేర్చుకునే వారు. ఆ యా ప్రాంతాలలో గల చెరువులు, బావుల్లో వీరంతా ఈత నేరు ్చకునే వారు. ఇప్పుడంతా ఆధునిక యుగం రావడం, పట్టణీకరణ పెరగడంతో ఈత నేరు ్చకుంటు న్న వారి సంఖ్య అంతంత మాత్రంగానే వుంటోంది. ఇది కూడా చెరువులు, రిజర్వాయర్లు, పంట కాలువల వద్ద జరుగుతున్న ప్రమాదాలలో మరణాల సంఖ్యను పెంచుతుందని చెప్పాలి. వీటిని నివారించేందుకు చెరువులు, రిజర్వాయర్లు, పంట కాలువల వద్ద ప్రమాద హెచ్చరికల బోర్డులు ఏర్పాటు చేయాలని నిపుణులు చెబుతున్నారు. అక్కడ నీరు ఎంత వుంటుంది, లోతు ఏ మేరకు వుంటుందనే విషయాలను హెచ్చరికల బోర్డులో వివరించడం వల్ల యువకులు సాహసం చేయరని నిపుణులు చెబుతున్నారు. భవిష్యత్తులో నీటి పారుదల ప్రాజెక్టులు భారీగా రూపొందే వీలుండడంతో వీటి వద్ద రక్షణ చర్యలకు సర్కారు చర్యలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

చెరువులు, రిజర్వాయర్ వద్దా కానరాని భద్రత

ఇక రాష్ట్రంలోని బడా రిజర్వాయర్ల వద్ద కూడా భద్రత శూన్యంగా వుందని చెప్పాలి. ఇతర ప్రాంతాల విషయం ఎలావున్నా నగరం నడిబొడ్డున వున్న ట్యాంక్ బండ్ నిత్యం పర్యాటకల హడావిడి ఏ స్థాయిలో వుంటుందో అందరికి తెలిసిందే. అయితే ట్యాంక్‌బండ్‌లో బోటు షికారు ఏ మేరకు సురక్షితమో ...? అధికారులకే తెలియాలి. ఇక్కడ బోటు షికారుకు వచ్చే పర్యాటకులకు లైఫ్ జాకెట్లు సరిగ్గా అందించడం లేదని చాలా కాలంగా ఫిర్యాదులు వున్నాయి. ఇదే సమయంలో ట్యాంక్‌బండ్‌లో గతంలో పలుమార్లు పడవలు ప్రమాదాలకు లోనై కొందరు మరణించిన ఉదంతాలు కూడా వున్నాయి. ట్యాంక్‌బండ్ విషయం అలావుంచితే నగర శివార్లలోని గండిపేట్, హిమాయత్ సాగర్ వద్ద పడవల్లో షికారుకు వెళుతున్న వారు కూడా ప్రమాదకరంగానే పడవ ప్రయాణం చేస్తున్నారు. ఇక రాష్ట్రంలోని శ్రీశైలం ప్రాజెక్టు గురించి అందరికి తెలిసిందే. శ్రీశైలంలో కొంత భాగం ఎపిలో వుండగా ఇంకొంత భాగం తెలంగాణలో వుంది. శ్రీశైలం పవిత్ర పుణ్యక్షేత్రం కా వడంతో ఇక్కడ వెలసిన భ్రమరాంబ మల్లిఖార్జున స్వామిలను దర్శించుకునే ప్రయాణీకులు కచ్చితంగా బోటు షికారుకు వెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. అయితే ఇక్కడవున్న పడవల్లో కొన్ని మాత్రమే సర్కారు ఆధీనంలో వుండగా మిగతావన్నీ పుట్టిలు, మర పడవలు కావడం గమనార్హం.

సిరిసిల్ల జిల్లాలో 252 ధాన్యం కొనుగోలు కేంద్రాలు

- ఇప్పటివరకు 52 వేల మెట్రిక్ టన్నులు కొనుగోలు
- ధాన్యం కొనుగోలులో కేంద్రం మొండి చేయి: మంత్రి కెటిఆర్



మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

సిరిసిల్ల - ప్రభాతవార్త: జిల్లాలో 252 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని కొంటున్నట్లు రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు తెలిపారు. బుదవారం సిరిసిల్ల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటి వరకు 52 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనడం జరిగిందని మిగతా 3 లక్షల టన్నుల ధాన్యం వస్తుందని అంచనా ఉందన్నారు. అకాల వర్షాలతో రైతుల ఆందోళన చెందుతున్నారని వెంటనే అధికారులతో మాట్లాడి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించినట్లు తెలిపారు. వర్షానికి తడిసిన ధాన్యాన్ని కూడ కొనుగోలు చేయాలని అధికారులకు చెప్పడం జరిగిందని మంత్రి తెలిపారు. ధాన్యం కొనుగోలు విషయంలో తెలంగాణ బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ చెప్పే మాటలు నిజమైతే వరి ధాన్యం కొంటామని స్పష్టంగా, లిఖిత పూర్వకంగా ఆదేశాలు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిఎం కెసిఆర్ నాయకత్వంలో తెలంగాణ రికార్డు స్థాయిలో రైతుల ప్రయోజనాలు, వ్యవసాయం చేసుకోవచ్చనే ధీమాతో దేశం మొత్తానికే అన్నం పెట్టే స్థాయికి చేరుకుందన్నారు. నాలుగో అతిపెద్ద వనరుగా తెలంగాణ ఉద్భవించిందని రిజర్వ్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా నివేదిక చెబుతుందని, ప్రజలు పన్నుల రూపంలో కడుతున్న ధనం దేశంలోని ఇతర వెనుకబడిన రాష్ట్రాలకు ఉపకరిస్తుందని జాతి నిర్మాణంలో తెలంగాణ సంపద ఉందని కూడ చెప్పడం జరిగిందన్నారు. తెలంగాణలో మాత్రం దాన్యం కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వానికి మనసు రావడం లేదని విమర్శించారు. తెలంగాణ ధనం కావాలి...ధాన్యం మాత్రం వద్దనే రీతిలో కేంద్రం వైఖరి ఉందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రెండు నాల్కల వైఖరి అవలంబిస్తుందని ఒకవైపు వరి పండించమని గల్లీలో ఉండే బిజెపి నాయకులు చెబుతుంటే డిల్లీలో ఉండే నాయకులు వరిని కొనమని చెప్పి దొంగ నాటకం ఆడుతున్నారని తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ రైతులు ఒకసారి ఆలోచించుకోవాలని యాసంగి నాట్లువేసే సమయం వచ్చిందని బిజెపి నాయకులు చెప్పే దొంగమాటలు నమ్మితే నష్టపోవడం జరుగుతుందన్నారు. గత ఏడున్నర సంవత్సరాలుగా రైతుబంధు, రైతుభీమా, ఉచిత విద్యుత్, సమయానికి విత్తనాలు, ఎరువులు, బీడు భీములకు సాగునీరు అన్ని ఇచ్చే కెసిఆర్ మాటలు నమ్ముతారా...లేదా రాజకీయపబ్బం గడుపుకునే బిజెపి నాయకులు నమ్ముతారా ఆలోచించాలని కెటిఆర్ కోరారు. బిజెపి అధ్యక్షుడు బండి సంజయ్ చెప్పే మాటలు నిజమైతే వరిధాన్యం కొంటామని స్పష్టంగా లిఖిత పూర్వకంగా ఉత్వర్వులు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవేళ బండి మాటలు నిజం కాకపోతే ఆయన చెంపలు వాయించి రైతుల జీవితాలతో ఆడుకోవద్దని బహిరంగంగా రైతంగానికి క్షమాపణ చెప్పించాలని మంత్రి డిమాండ్ చేశారు. కేంద్రం రెండు నాల్కల మాటలతో తెలంగాణ రైతులను దెబ్బకొడుతాయంటే టిఆర్ఎస్ ఊరుకోదని కెటిఆర్ హెచ్చరించారు. యాసంగిలో ధాన్యం కొనుగోలు చేయాలని నియోజకవర్గ కేంద్రాల్లో మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఆందోళన చేసి నాలుగయిదు రోజులు గడుస్తున్నా కేంద్రం నుంచి స్పందన రావడం లేదని తెలిపారు. రైతుల కోసం సిఎం కెసిఆర్ ఆలోచిస్తారని ఆయన చెప్పిన దానిని నమ్మాలే తప్ప పనికి మాలిన రాజకీయ నాయకుల మాటలు నమ్మవద్దని మంత్రి పెర్కొన్నారు. బుదవారం హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే ఆందోళనలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొంటారని దీనికి సంఘాబావంగా రాష్ట్రంలోని రైతులందరు సంఘీబావం తెలుపాలని పిలుపునిచ్చారు.

GATI LIMITED
CIN: L63011TG1995PLC020121
రిజిస్టర్డ్ కార్యాలయం: ప్లాట్ నం.20, సర్వే నం.12, కొత్తగూడ, కొండాపూర్, హైదరాబాద్-500 084, తెలంగాణ.
టెలి: (+91)-040-7120 4284, ఫ్యాక్స్: (+91)-040-2311 2318,
ఇ.మెయిల్: id:investor.services@gati.com, వెబ్‌సైట్:www.gati.com.

పోస్టల్ బ్యాలెట్ ప్రకటన

Gatilimited (కంపెనీ)(CIN:L63011TG1995PLC020121) యొక్క సభ్యులకు ఇందుమూలముగా సూచించునది ఏమనగా సెక్షన్ 108, 110 మరియు ఇతర వర్తించు ఏర్పాట్లకు అనుగుణంగా, ఇటుపై వర్తించు మరియు ఫోర్స్‌లో గల సమయం కొరకు అటుపై ఏదైనా చట్టపరమైన మార్పులు, సవరణలు, రీ-ఎనాక్ట్‌మెంట్స్‌తోపాటు ఇతర వర్తించు చట్టాలు మరియు జనరల్ సర్క్యులర్ నం.10/2021 తేదీ జూన్ 23, 2021 ("MCA సర్క్యులర్") మరియు సెక్యూరిటీస్ అండ్ ఎక్స్చేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ అబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్")తో చదువబడే కంపెనీలు (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ("మేనేజ్‌మెంట్ రూల్స్") యొక్క రూల్స్ 20 మరియు 22తో చదువబడే కంపెనీల చట్టం, 2013 (చట్టం) ఏవైనా ఇతర వర్తించు ఏర్పాట్ల ప్రకారం, ఎలక్ట్రానిక్ విధానం (రిమోట్-ఇ-ఓటింగ్) ద్వారా అక్టోబర్ 26, 2021 తేదీన (నోటీసు) పోస్టలు బ్యాలెట్ నోటీసులో ఏర్పాటు చేసిన విధంగా దిగువ పేర్కొన్న రిజల్యూషన్ కొరకు స్పెషల్ రిజల్యూషన్ ద్వారా మెంబర్ల యొక్క ఆమోదాన్ని కంపెనీ కోరుచున్నది.

ఐటం నం.	రిజల్యూషన్ వివరాలు
1.	స్పెషల్ రిజల్యూషన్: తెలంగాణ రాష్ట్రం నుండి ముంబాయి వద్ద మహారాష్ట్ర రాష్ట్రానికి కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయాన్ని మార్చుట కొరకు ఆమోదం.

పై విషయానికి అనుగుణంగా, కంపెనీతో లేదా కంపెనీ ("R&T ఏజెంట్") యొక్క రిజిస్ట్రార్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంటుతో లేదా డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో తమ రిజిస్టర్డ్ ఇ.మెయిల్ చిరునామాలు కలిగిన మరియు శుక్రవారం, నవంబరు 12, 2021 అనగా కట్-ఆఫ్ డేట్ నాటికి బెనిఫిషియల్ ఓనర్స్ యొక్క రిజిస్టర్/మెంబర్స్ రిజిస్టర్‌లో కనిపించు పేర్లు గల సభ్యులకు బుధవారం నవంబర్ 17, 2021 తేదీన ఎలక్ట్రానికల్‌గా పై MCA సర్క్యులర్ నోటీసు పంపబడినది. కంపెనీల వెబ్‌సైట్ www.gati.com, స్టాక్ ఎక్స్చేంజ్‌ల వెబ్‌సైట్ BSE లిమిటెడ్ వెబ్‌సైట్లు www.bseindia.com నేషనల్ స్టాక్ ఎక్స్చేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.nsein dia.com వద్ద మరియు www.evoting.nsdl.com వద్ద ఇ-ఓటింగ్ ఫెసిలిటీ ప్రొవైడర్ నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ("NSDL") వెబ్‌సైట్ వద్ద కూడా నోటీసు లభించును.

ఈ నోటీసు బట్వాడా తేదీ నుండి రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా ఓట్ల స్వీకరణ కొరకు చివరి తేదీ వరకు అనగా **శుక్రవారం, డిసెంబర్ 17, 2021 సా.5.00 గం.వరకు** (IST) మెంబర్స్ ద్వారా ఎలక్ట్రానిక్ ఇన్‌స్పెక్షన్ కొరకు ఈ నోటీసుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్లు మరియు ఎక్స్‌ప్లెనేటరీ స్టేట్‌మెంట్ అందుబాటులో ఉంటుంది. సదరు డాక్యుమెంట్ల తనిఖీని కోరే మెంబర్స్ investor.services@gati.com కు ఇ-మెయిల్ పంపవచ్చును.

ఇ-ఓటింగ్ కొరకు నిబంధనలు:

లిస్టింగ్ ఎంటిటీస్ ద్వారా ఏర్పాటు చేయబడిన ఇ-ఓటింగ్ ఫెసిలిటీకి సంబంధించి సర్క్యులర్ నం.SEBI/HO/CFD/CMD/CIR/P/2020/242 తేదీ: డిసెంబర్ 09,2020 ప్రకారం SEBI నిబంధనల ప్రకారం మరియు MCA సర్క్యులర్, ఆయా సమయాల నుండి సవరించబడిన విధంగా లిస్టింగ్ రెగ్యులేషన్స్ యొక్క మేనేజ్‌మెంట్ రూల్స్, రెగ్యులేషన్ 44 యొక్క రూల్ 20 మరియు 22తో చదువబడే చట్టం యొక్క సెక్షన్ 108 మరియు 110 ప్రకారం, ఎలక్ట్రానిక్ విధానం (ఇ-ఓటింగ్) ద్వారా మాత్రమే సదరు నోటీసులో ప్రతిపాదిత రిజల్యూషన్ పై ఓటుకు తమ హక్కుకై తమ సభ్యులకు కంపెనీ సదుపాయాన్ని ఏర్పాటు చేసినది.మెంబర్స్‌ను పెంచుట లేదా తగ్గించుటకు సంబంధించిన సమాచారం రిమోట్ ఇ-ఓటింగ్ ప్రాసెస్ ద్వారా మాత్రమే ఉంచబడును. ఇ-ఓటింగ్ సదుపాయాన్ని ఏర్పాటు చేయుటకు ఏజెన్సీగా NSDL యొక్క సర్వీసులను కంపెనీ నియమించినది.

దిగువ కాలవ్యవధి (రెండు తేదీలు కలిపి)తో మెంబర్లకు రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయం అందుబాటులో ఉంటుంది:

రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ సమయం,రోజు మరియు తేదీ	ఉ.9.00 గం. (IST), గురువారం,నవంబరు 18, 2021
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు సమయం,రోజు మరియు తేదీ	సా.5.00 గం. (IST), శుక్రవారం,డిసెంబరు 17, 2021

పైన తెలిపిన తేదీ మరియు సమయంలోగా రిమోట్ ఇ-ఓటింగ్ అనుమతించబడదు మరియు పైన తెలిపిన కాలవ్యవధి చెల్లుబాటుపై NSDL ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ మాడ్యుల్ తక్షణమే NSDL ద్వారా డిజేబుల్ చేయబడును.

తమ ఇ.మెయిల్ చిరునామా రిజిస్టర్డ్ చేయని మెంబర్ల కొరకు మరియు ఫిజికల్ మోడ్, డిమెటీరియలైజ్డ్ మోడ్‌లో షేర్లు గల మెంబర్ల ద్వారా రిమోట్ ఇ-ఓటింగ్ విధానం నోటీసులో ఏర్పాటు చేయబడినది. USER ID మరియు PASSWORD మరిచిపోయిన వ్యక్తుల విషయంలో వాటిని పొందుటకు/జనరేట్ చేయుటకు వీలుగా సదరు నోటీసులో కూడా ఏర్పాటు చేయబడినది.

కట్-ఆఫ్ తేదీగా డిపాజిటరీల ద్వారా నిర్వహించబడిన బెనిఫిషియల్ ఓనర్స్ యొక్క రిజిస్టర్‌లో లేదా మెంబర్ల యొక్క రిజిస్టర్‌లో పేరు రికార్డ్ అయిన వ్యక్తి మాత్రమే రిమోట్ ఇ-ఓటింగ్ సదుపాయాన్ని వినియోగించుకొనగలరు. మెంబర్ల ఓటింగ్/ బెనిఫిషియల్ ఓనర్ హక్కులు (ఎలక్ట్రానిక్ షేర్ హోల్డింగ్స్ విషయంలో) కట్-ఆఫ్ తేదీ నాటికి కంపెనీ యొక్క పెయిడ్-అప్ ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో అతని/ఆమె/వారి షేర్ హోల్డింగ్‌కు నిష్పత్తిలో ఉంటుంది. కట్-ఆఫ్ తేదీ అనంతరం మెంబర్ అయిన వ్యక్తి ఈ నోటీసును సమాచార నిమిత్తం మాత్రమే భావించవలెను.

రిజిస్టరింగ్/అప్‌డేటింగ్ ఇ-మెయిల్ అడ్రస్సుల విధానం:

కంపెనీతో తమ ఇ-మెయిల్ అడ్రసులు రిజిస్టర్/అప్‌డేట్ చేయనివారు మరియు ఫిజికల్ విధానంలో షేర్లు గల మెంబర్స్, మెంబర్ యొక్క పేరు మరియు ఫోలియో నం. ఏర్పాటు ద్వారా దిగువ పేర్కొన్న తమ చిరునామా వద్ద కంపెనీ R&T ఏజెంట్ వరుసగా లింక్ ఇన్‌టైం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు తగిన విధంగా సంతకం చేసిన అభ్యర్థన లెటర్‌ను పంపుట ద్వారా తమ ఇ.మెయిల్ అడ్రస్ అప్‌డేట్/రిజిస్టర్ చేయవలెనని కోరడమైనది. లేదా Ms. T.S. మహారాణి,కంపెనీ సెక్రటరీ at investor.services@gati.com కు ఇ-మెయిల్ పంపుట ద్వారా కూడా చేయవచ్చును.

లింక్ ఇన్‌టైం ఇండియా ప్రైవేట్ లిమిటెడ్
(యూనిట్: Gati Limited)
C-101, 247 పార్క్, L.B.S. మార్గ్,
విక్రోలి (వెస్ట్), ముంబాయి-400083.
మహారాష్ట్ర
టెలినం.18003454001.
ఇ.మెయిల్:mt.helpdesk@linkintime.co.in

తమ సంబంధిత డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌తో తమ ఇ.మెయిల్ చిరునామాను డిమెటీరియలైజ్డ్ మోడ్‌లో షేర్లు గల సభ్యులు రిజిస్టర్/అప్‌డేట్ చేయవలెనని కోరడమైనది.

రిజల్యూషన్ ఆమోదం పొందినచో, ఇ-ఓటింగ్ చివరి తేదీ అనగా శుక్రవారం, డిసెంబర్ 17,2021 తేదీన పాస్ చేయుటకు అనుమతించబడును. శనివారం, డిసెంబర్ 18, 2021న లేదా ఆలోగా ఇ-ఓటింగ్ ఫలితాలు ప్రకటించబడును మరియు కంపెనీ వెబ్‌సైట్ www.gati.com పై డిస్‌ప్లే చేయబడును మరియు R&T ఏజెంట్ మరియు స్టాక్ ఎక్స్చేంజ్‌లు, NSDL మరియు సెంట్రల్ డిపాజిటరీ సర్వీసెస్ (ఇండియా) లిమిటెడ్ ("CDSL") ("డిపాజిటరీలతోపాటు")కు కూడా కమ్యూనికేట్ చేయబడును. కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయం వద్ద కూడా పోస్టల్ బ్యాలెట్ యొక్క ఫలితాలు డిస్‌ప్లే చేయబడును.

ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్‌కు సంబంధించి ఏవైనా సందేహాలు ఉన్నచో తరచుగా అడిగే ప్రశ్నలు (FAQs) ను సభ్యులు చూడగలరు. www.evoting.nsdl.co.in యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద మెంబర్ల కొరకు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ లభించును. ఎలక్ట్రానిక్ విధానం ద్వారా ఓటింగ్‌కు సంబంధించిన ఏవైనా సందేహాలకై, శ్రీ అమిత్ విశాల్, సీనియర్ మేనేజరు, NSDL ట్రేడ్ వరల్డ్, 'A' వింగ్, 4వ అంతస్తు, కమల మిల్స్ కాంపౌండ్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబాయి-400013 వద్ద evoting@nsdl.co.in వద్ద సభ్యులు సంప్రదించ వచ్చును. లేదా టోల్ ఫ్రీ నం. 18001020990 మరియు 1800224430 వద్ద కాల్ చేయవచ్చును.

GATI లిమిటెడ్ తరపున
సం/-
T.S.మహారాణి
కంపెనీ సెక్రటరీ
M.No.F8069

ప్రదేశం: హైదరాబాద్
తేదీ: నవంబర్ 17, 2021